Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
స్పాట్ ఎడిషన్
epaper.telanganaveena.com హైదరాబాద్ బుధవారం 03.07.2024

## సి ఎం రేవంత్, చంద్రబాబుల బంధంపై భట్టి సంచలన వ్యాఖ్యలు

తెలంగాణవీణ, హైదరాబాద్



పదేండ్లుగా అపరిష్కృతంగా ఉన్న రెండు తెలుగు రాష్ట్రాల విభజన సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ నెల 6వ తేదీన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ కాబోతున్నారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్ ఈ ఆసక్తికర భేటీకి వేదిక కాబోతుంది. ప్రజా భవన్‌లో సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు భేటీ అయ్యి.. రాష్ట్ర విభజన చట్టంలో ఇప్పటికీ పరిష్కారం కాకుండా ఉన్న అంశాలపై చర్చలు జరపనున్నారు. ముఖ్యమంత్రుల హోదాలో రేవంత్ రెడ్డి, చంద్రబాబు తొలిసారి సమావేశం కాబోతున్న నేపథ్యంలో ఈ భేటీపై రెండు తెలుగు స్టేట్స్‌లో తీవ్ర ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీకి సరిగ్గా రెండు రోజుల ముందు.. రేవంత్, చంద్రబాబులపై బంధంపై తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి చంద్రబాబుకు శిష్యుడు అని ప్రతిపక్షాలు చేసే వ్యాఖ్యలకు తాజాగా ఆయన కౌంటర్ ఇచ్చారు.గాంధీభవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబుతో బంధంపై రేవంత్ రెడ్డి చాలా సార్లు బహిరంగంగానే చెప్పారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి చంద్రబాబు గురువు కాదని.. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రిగా సహచరుడు మాత్రమేనని క్లారిటీ ఇచ్చారు. చంద్రబాబు, రేవంత్ గురు శిష్యులు అనే కొందరు చేసేవి అవగాహన లేని మాటలని కొట్టి భట్టి పారేశారు. కాగా, రాష్ట్ర విభజన అంశాలపై ముఖాముఖీ భేటీ అయ్యి చర్చిద్దామని రేవంత్ రెడ్డికి చంద్రబాబు ప్రతిపాదన పంపిన విషయం తెలిసిందే. చంద్రబాబు ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించిన రేవంత్ రెడ్డి.. ఈ నెల 6వ తేదీన భేటీకి ఒకే చెప్పారు. దీంతో 6వ తేదీన ప్రజా భవన్‌లో రెండు రాష్ట్రాల సీఎంలు భేటీ

## ఏపీకి ప్రత్యేక హోదాపై స్పందించిన కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ

తెలంగాణవీణ,జాతీయం



ప్రత్యేక హోదా తీర్మానాలు చేస్తే ఇచ్చేది కాదని వ్యాఖ్య
హోదాపై నిర్ణయం తీసుకోవాల్సింది ప్రధాని మోదీ అని వెల్లడి
బీహార్ రాష్ట్రానికి ఇదే వర్తిస్తుందని స్పష్టీకరణ

ప్రత్యేక హోదా... రాష్ట్ర ప్రభుత్వాలు తీర్మానాలు చేసినంత మాత్రాన ఇచ్చేది కాదని, అలా అయితే దేశంలోని అన్ని రాష్ట్రాలు కూడా చేస్తాయని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ కార్యాలయంలో 'అమ్మ' పేరుతో ఆయన మొక్క నాటారు. అనంతరం మాట్లాడుతూ... ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై తాను ఇప్పుడే ఏమీ చెప్పలేనన్నారు. ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సింది ప్రధాని మోదీయే అన్నారు. బీహార్ రాష్ట్రానికీ ఇదే వర్తిస్తుందని స్పష్టం చేశారు. హోదా ఎందుకు ఇవ్వలేదో గతంలోనే స్పష్టంగా చెప్పామన్నారు. ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ప్రత్యేక హోదా స్థానంలో ప్రత్యేక ప్యాకేజీ ఇస్తున్నట్లు చెప్పారు. ఆ నిధుల ద్వారా ఏపీ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. ఏపీ అభివృద్ధికి ఎలాంటి సహకారం కావాలో ఆలోచించి ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం కారణంగా పోలవరం సమస్యల్లో ఉందన్నారు. పోలవరం నిర్మాణానికి కేంద్రం సహకారం ఉంటుందన్నారు.

## జగన్ విధ్వంసాన్ని వివరించిన చంద్రబాబు




తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

ఏపీ రాజధాని అమరావతిపై గత ప్రభుత్వం ఎలా వ్యవహరించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఆ ప్రభుత్వం విస్మరించిన అంశాలను వివరిస్తూ రాజధానికి సంబంధించిన శ్వేతపత్రాలను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు విడుదల చేశారు. ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర విభజన జరిగితే అమరావతిని రాజధానిగా చేసుకుంటామని అనుకోలేదన్నారు. ఏపీ పునర్ వ్యవస్థీకరణలో భాగంగా విజయవాడ, గుంటూరు మధ్య కేపిటల్ ఉండాలని ఆ నాడు నిర్ణయించామన్నారు. అందుకు అప్పటి మంత్రి వర్గం కూడా ఆమోదించిందని చెప్పారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి సైతం అమరావతినే రాజధానిగా ఒప్పుకున్నారని గుర్తు చేశారు. ప్రతి ఊరు, గ్రామం నుంచి నీరు, మట్టి తీసుకొచ్చి అమరావతిలో ఉంచామని తెలిపారు. అలాగే దేశంలోని ప్రముఖ ఆలయాల నుంచి పవిత్రమైన నీటిని తీసుకొచ్చామన్నారు. ఆ జలం, మట్టి నేటికీ రాజధాని అమరావతిలోనే ఉందని తెలిపారు. ఏపీ రాజధాని నిర్మాణం కోసం ప్రధాని మోదీ సైతం జలం, మట్టిని అందించారని తెలిపారు. ఒక రాష్ట్ర రాజధాని అమరావతికి ఉన్న సౌలభ్యం దేశంలో ఏ రాష్ట్రానికి లేదని చంద్రబాబు వివరించారు.అయితే ఇలాంటి నగరంపై జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే విషం కక్కారని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని పనులన్ని నిలివేశారని తెలిపారు. ప్రజల కోసం నిర్మించిన ప్రజా వేదికను సైతం నేల మట్టం చేశారని గుర్తు చేశారు. ఒక సెకను కూడా ఆలోచించకుండా ఆ కట్టడాన్ని ధ్వంసం చేశారని చెప్పారు. సింగపూర్ కన్సార్టియాన్ని రద్దుతో చేయడంతో పాటు రూ. 720 కోట్ల ప్రాజెక్టు హ్యాపీ నెస్ట్‌ను నిలిపివేశారని చెప్పారు. అమరావతిలో నిర్మించిన భవనాల మొత్తం పాడయ్యాయని, నిర్మాణ సామాగ్రి తప్పు పట్టి పోయిందని చంద్రబాబు పేర్కొన్నారు. జగన్ సర్కార్ చేసిన అరాచకాలతో అమరావతి పూర్తిగా ధ్వంసం అయిందని చంద్రబాబు గుర్తు చేశారు.అంతేకాదు రైతులను జగన్ సర్కార్ ఏ విధంగా అవమానించిందనేదానిపైనా చంద్రబాబు వివరించారు. రాజధాని కోసం రైతులు వందలాది ఎకరాలు ఇస్తే అటువంటి వారిని కూడా వదిలి పెట్టలేదన్నారు. అమరావతికి చెందిన అన్నదాతలందరినీ రోడ్లపైకి లాగారని చెప్పారు. రైతు యాత్రలనూ అడ్డుకున్నారని తెలిపారు. అమరావతి కోసం అన్నదాతలు చేసిన త్యాగాలను చరిత్ర మర్చిపోదని ఏపీ సీఎం

## ఉప్పాడ తీరాన్ని పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్..



తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లాలో పర్యటిస్తున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారు. నేడు మూడోసారి జనసేనాని పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈక్రమంలో పవన్‌పై స్థానికులు పూలు చల్లి ఘన స్వాగతం పలికారు. వాకతిప్ప ఫిషింగ్ హార్బర్, సూరప్ప తాగునీటి చెరువుతో పాటు ఉప్పాడ లో కోతకు గురైన తీరప్రాంతాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ పరిశీలించారు. తీర ప్రాంతం కోతకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ రోజు సాయంత్రం పిఠాపురం ఉప్పాడ సెంటర్‌లో వారాహి బహిరంగ సభ జరగనుంది. తనను గెలిపించిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ పవన్ కళ్యాణ్ ప్రసంగం నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు విజయవాడకు వెళ్లనున్నట్లు సమాచారం.

## పాడి కౌశిక్ రెడ్డి పై క్రిమినల్ కేసు హరీష్ రావు తీవ్ర ఆగ్రహం


తెలంగాణవీణ, హైదరాబాద్



* హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదును ఖండించిన హరీశ్ రావు
* ప్రజాపాలన అంటే ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు బనాయించడమా? అని ఆగ్రహం
* కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేతకావడం లేదని విమర్శ

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయడాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. ప్రజల సమస్యలను జెడ్పీ సమావేశం దృష్టికి తీసుకురావడం కౌశిక్ రెడ్డి చేసిన తప్పా? అని నిలదీశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రజాపాలన అంటే ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు బనాయించి వారి నోళ్లు మూయించడమేనా? అన్నారు.కాంగ్రెస్ పాలనలో ప్రజాప్రతినిధులు సైతం ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదన్నారు. ప్రతీకార చర్యలను, అక్రమ కేసులను చట్టపరంగా ఎదుర్కొంటామన్నారు. ప్రజల తరుపున పోరాటం కొనసాగిస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేతకావడం లేదని హరీశ్ రావు విమర్శించారు. దుబ్బాకలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వం పరిపాలనను గాలికి వదిలేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా అత్యాచారాలు, హత్యలు, ఆత్మహత్యలే అన్నారు. ప్రతిపక్షాలపై కేసులు, కుట్రలు తప్ప పాలన చేతకావడం లేదన్నారు. రాష్ట్రంలో రైతుబంధుకు దిక్కేలేదన్నారు. కేసీఆర్ హయాంలో జూన్ నెలలోనే రైతుబంధు వచ్చేదన్నారు. గీతలు, కోతలు పెడతామనేది ప్రభుత్వం ఆలోచన అన్నారు.

## లైలాగా వస్తున్న విష్వక్సేన్..




* విష్వక్సేన్, కొత్త డైరెక్టర్ రామ్ నారాయణ్ కాంబోలో లైలా మూవీ
* ఈ సినిమాలో లేడీ గెటప్‌లో కనిపించబోతున్న విష్వక్
* పూజ కార్యక్రమంలో భాగంగా మూవీ ఫస్ట్ లుక్‌ను విడుదల

టాలీవుడ్ యువ హీరో విష్వక్సేన్ కొత్త చిత్రం బుధవారం పూజ కార్యక్రమంతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. లైలా అనే టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం కొత్త డైరెక్టర్ రామ్ నారాయణ్ దర్శకత్వంలో తెరకెక్కనుంది. ఇది విష్వక్సేన్ హీరోగా 12వ చిత్రం. ఈ సినిమాలో విష్వక్ తొలిసారి లేడీ గెటప్‌లో కనిపించబోతున్నాడు. ఈ సందర్భంగా మూవీ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. కాగా, ఈ పూజ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు కే రాఘవేంద్ర రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన ముహూర్తం క్లాప్ కొట్టగా.. దర్శకుడు హరీష్ శంకర్ కెమెరా స్విచ్ ఆన్ చేశాడు. ఇక విష్వక్సేన్‌కు జోడీగా ఆకాంక్ష శర్మ నటిస్తోంది. తనిష్క్ బాగ్చి బాణీలు అందిస్తున్నారు.